మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 23-09-2025 | సంపుటి : 14 | సంచిక :108 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 23-09-2025 | Volume :14 | Issue:108 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## రేవంత్ ప్రభుత్వానికి ఈటల
# మాస్ వార్నింగ్



**మేడ్చల్ , సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు ఎంపీ ఈటల రాజేందర్. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను కూలగొట్టింది హైడ్రా. కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను ఇవాళ(సోమవారం) పరామర్శించారు ఈటల రాజేందర్. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటున్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటున్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని చెప్పుకొచ్చారు ఎంపీ ఈటల రాజేందర్.కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టుకొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు. ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటున్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజమెత్తారు ఎంపీ ఈటల రాజేందర్.



# కీలక సూచనలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇవాళ(సోమవారం) మాట్లాడారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలతో పాటు రేడియల్ రోడ్ల నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందుకు అవసరమైన పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ నుంచి బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం అంశంపై సమీక్షలో చర్చించారు ముఖ్యమంత్రి. వీలైనంత త్వరగా రూట్ మ్యాప్‌పై తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్- శ్రీశైలం హైవేలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం నుంచి వీలైనంత త్వరగా అనుమతులు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని దిశానిర్దేశం చేశారు. అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యల వివరాలను ఉన్నతాధికారులకు అందించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు..
# నళినిని కలిసిన కలెక్టర్..



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్పీ నళినిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇవాళ (సోమవారం) కలిశారు. తెలంగాణ ప్రభుత్వం నళినికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉందనే విషయాన్ని వివరించారు కలెక్టర్. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన సందేశాన్ని నళినికి తెలిపారు కలెక్టర్ హనుమంతరావు.

నాకు రావాల్సింది ఇవ్వాలి: నళిని

నళినిని కలెక్టర్ కలవడానికి ముందు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 'నాకు సీఎం రేవంత్‌రెడ్డి ఆశ కల్పించారు. నా 16 పేజీల లేఖను చెత్తబుట్టలో వేశారు. తెలంగాణ డీజీపీని సీఎం రేవంత్‌రెడ్డి కలవమన్నారని చెబితే.. నేను వెళ్లి కలిశాను. నాకు రావాల్సింది ఇవ్వమన్నాను.. కానీ భిక్ష అడగలేదు. 2011లో ప్రజల గురించి ఆలోచించి జై తెలంగాణ అని ఉద్యోగానికి రాజీనామా చేశాను. ఆ తర్వాత నన్ను సస్పెండ్ చేశారు. నాకు రావాల్సింది ఇవ్వడానికి ఇన్నేళ్లుగా నేను ఎదురుచూడాల్సి వచ్చింది' అని ఆవేదన వ్యక్తం చేశారు నళిని.

మరణ వాగ్మూలం అంటూ నళిని ప్రకటన..

అయితే, నళిని గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో ఆమె సోషల్ మీడియాలో నిన్న(ఆదివారం) తన మరణ వాగ్మూలం అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో సీఎం రేవంత్‌రెడ్డిని తాను గతంలో కలిసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో తాను పోరాడిన విధానం గురించి ఆమె తెలిపారు. తనకు రావాల్సింది ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు నళిని.

# గ్రీన్ సిగ్నల్

**ఇంటర్నెట్ డెస్క్: సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థ్యంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. రామప్ప%-%పాకాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది.

2లో



## గాజులరామారంలో
# హైడ్రా కూల్చివేతలపై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** పేదల ఇళ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నాడే ఎందుకు కూల్చివేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో హైకోర్టు సెలవు దినాల్లో కూల్చివేతలు చేయవద్దని స్పష్టంగా చెప్పిందని గుర్తుచేశారు. అయినప్పటికీ గాజులరామారంలో కోర్టు సెలవు రోజు చూసుకొని మరీ పేదల ఇళ్లను కూల్చివేశారని ఫైర్ అయ్యారు. గాజులరామారంలో ఇళ్ళు కూల్చివేశారని... రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకీ రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే, మన ఇళ్లు కూలగొట్టమని కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చివేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ కూలగొట్టిన ఆ ఇంటిని మళ్లీ కట్టించి ఇచ్చే బాధ్యత

2లో

# నేడు సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటన.



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 23న మేడారం సందర్శించనున్నారు. ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క-

2లో

# గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలపై కేటీఆర్ ఫైర్

తనది అంటూ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సినిమా అయిపోయిందని.. రెండు సంవత్సరాల్లో చేసిందేమీ లేదని విమర్శించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి సోదరుడితోపాటు మంత్రులు పొంగులేటి, వివేక్ వంటి వారు ప్రభుత్వ స్థలాల్లో, చెరువులపై ఇళ్లు కట్టినా వాటిని కూల్చివేయలేదంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌గఢ్ గ్రీన్ సిగ్నల్

వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ధి చేకూరుతుంది.90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ ఇంజనీరింగ్ డిజైన్ ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. మూడు పంప్‌హౌసులు, క్రాస్ డ్రెయినేజ్ వర్క్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో 73 హెక్టార్ల భూభాగం నీటిమునిగే అవకాశం ఉన్నందున దానికి పరిహారం, పునరావాసం భరించేందుకు తెలంగాణ సిద్ధం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చి చెప్పారు. ఐఐటీ ఖరగ్‌పూర్ సబ్‌మెర్జెన్స్ స్టడీ ఫైండింగ్స్ అమలు చేస్తామని కూడా ఉత్తమ్ తెలియజేశారు. ఎన్‌ఓసీ జారీకి ముందే అడ్వాన్స్ చెల్లింపులు ఇవ్వడానికి కూడా తెలంగాణ సిద్ధమవడంతో ఇది సాకారమైంది.

# 23న సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటన.

సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది.మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

## తెలంగాణ భవన్ లో కేటీఆర్ తో సాయి జన్ శేఖర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 22( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ భవన్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై, బతుకమ్మ సంబరాలపై జరిగిన సమావేశంలో భారత రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కేటీఆర్ తో రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జన్ శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఇది తెలంగాణ భవన్ కాదని జనతా గ్యారేజ్ అని అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని వెల్లడించారు. రాబోయే ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులకు విజయం కోసం కృషి చేయాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కొలిపాక సాయి కుమార్




**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 22)** తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కొలిపాక సాయి కుమార్ ను ఎమ్మెల్యే మందుల సామేల్ నియమించారు. గత కొన్ని సంవత్సరాలుగా టీపీసీసీ నాగారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పార్టీ అధికారంలో లేనప్పటి నుండి అంకిత భావంతో పనిచేస్తూ గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సూచనలతో ఒక నిబద్ధత గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పని చేసిన కొలిపాక సాయి కుమార్ ను గుర్తించి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్గా అతన్ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు దక్కుతుంది అని అన్నారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలీపాక సాయికుమార్ మాట్లాడుతూ నన్ను నియమించినందుకు ఎమ్మెల్యే మందుల సామేల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పదవి రావడంతో నాయొక్క బాధ్యత మరింత పెరిగిందని పార్టీ కోసం నియమ నిబద్ధతతో కష్టపడి పనిచేస్తానని అన్నారు.

# శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- తొలి రోజు శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు బాల త్రిపుర బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం**





**ఉప్పల్, సెప్టెంబరు 22 ( నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్ భాగ్యనగరంలో అత్యంత సోభాయమానంగా ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ పక్కన వెలుగుగుట్ట దేవాలయం లో ఆ జగన్మాత శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు ఒక అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మొదటి రోజు శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో అత్యంత కన్నుల పండుగగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనము, అమ్మవారికి పంచామృత అభిషేకము, దుర్గాసూక్తము, శ్రీ సూక్తంతో మహాభిషేకము, బాలా త్రిపుర సుందరి అలంకారము, సుహాసినిలచే కుంకుమార్చన, 16 రకాల హారతులు మరియు మహా మంగళహారతి మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల మధ్య కన్నుల పండుగ జరిగింది. తదనంతరము చండీ హెూమము పేద పండితులచే నిర్వహించడం జరిగింది. అనంతరం మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. అలాగే సాయంత్రం 6 గంటలకు శ్రీ చక్రానికి బిల్వార్చన మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ ఎనిమిది గంటలకు ఊంజల్ సేవ దేవాలయ అర్చక సిబ్బందిచే నిర్వహించడం జరిగినది. ఈ విశేషమైన కార్యక్రమాలకు ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి లు విచ్చేసి అమ్మవారి ఆర్థిక సేవలో పాలు పంచుకోవడం జరిగినది. ఈ కార్యక్రమాలకు దేవాలయ అర్చక సిబ్బందితోపాటు దేవాలయ కార్యనిర్వాహణాధికారి మరియు కమిటీ చైర్మన్ జని రఘు కురుమ ,సభ్యులుమురళీకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి విజయకుమార్, ధర్మకర్తలు గౌరిగే మల్లేష్ కురుమ, కొండ్ర హనుమంత కురుమ,బర్లా కృష్ణ నాగమణి, లక్ష్మి కళ్యాణం గీత రాణి, నవీన్ సంతోష్, శ్రీనివాస్ రుకమాపాల్ రెడ్డి, వేమారెడ్డి, చిత్తరాంజనరెడ్డి, సునీత, మంజుల, దాతలు విజయ్ కుమార్ సురేష్ బాబు, రాజకుమార్ పాండే,ప్రకాష్ దంపతులు విశేషమైన భక్తులు నడుమన కార్యక్ర పూర్తి అయ్యాయి. మంగళవారం అమ్మ వారు పంచముఖ గాయత్రి అలంకారంలో దర్శనం ఇవ్వనున్నారు.

# మలయాళీలకు ఓనం పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బండి రమేష్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):** మలయాళీల రాష్ట్ర పండుగ ఓనం. ఈ పండుగను కూకట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న మలయాళీలు నవోదయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వారికి పండుగ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.దేశంలో అత్యధిక అక్షరాస్యత ఉన్న రాష్ట్రం కేరళ అని అలాంటి విద్యాధికులు ప్రపంచవ్యాప్తంగా తమ సేవలను అందించడం అభినందనీయమన్నారు.మలయాళీలు ఎక్కడికి వెళ్లినా అక్కడ స్థానికులతో సోదర భావంతో మెలగడం వారితో కలిసి పోవడం మంచి పరిణామం అన్నారు.కూకట్ పల్లిలోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ నివసిస్తున్న మలయాళీ సోదరులకు అయినా ప్రభుత్వ పరంగా ఎలాంటి అవసరం వచ్చినా వారికి సహాయ సహకారాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు. కేరళ వాసులు ఎక్కడికి వెళ్లినా వారి సంస్కృతిని కాపాడుకుంటూ ఉండటం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా మలయాళీ మహిళలు నిర్వహించిన ఆటపాటలు ఆహుతులను విశేషంగా అలరించాయి.కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సురేంద్రన్ బాబు, మేఘనాథ్ ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.




# నాలా పనులు పూర్తి చేయండి లేదంటే మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం..!

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో నాలాను పరిశీలించారు. నాలా పక్కనే ఉన్న ఇల్లు కూలిపోవడంతో దానిని కూడా పరిశీలించారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, నాలాల పక్కన ఉన్న ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోవాలని సూచించారు.
రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినా అధికారులు పనులను మాత్రం మూడేళ్లయిన పూర్తి చేయకపోవడంపై మండిపడ్డారు. నాలాను ఖబ్జా చేస్తున్నా అధికారులు చూస్తూ ఊరుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వెంటనే ఖబ్జాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిధులున్నా పనులు చేయకపోగా నాలా స్థలాలు ఖబ్జా అవుతుంటే కూడా పట్టించుకోకపోవడం ఏమిటని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే ఖబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.
జోనల్ కమీషనర్ ను కలిసిన ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు
నాలా నిర్మాణ పనులను పూర్తి చేయకపోతే వచ్చే నెల 10 న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని అన్నారు. జోనల్ కమిషనర్ కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం హయాంలో పనులను, నిధులను మంజూరు చేసినా ఇంతవరకు పనులను పూర్తి చేయడం లేదని తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లాపూర్ డివిజన్, బాలాజీనగర్ డివిజన్, బాలనగర్, ఫతే నగర్ డివిజన్లలో నాలా రిటైనింగ్ వాల్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలని అన్నారు. పలువురు కాలనీ వాసులతో ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ తో చర్చించారు.

# నేడు మాజీ మంత్రి కాకాని పర్యటన

వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో నిర్మాణములో ఉన్న గ్రీన్ ఫీల్డ్ రామాయ పట్నం ఓడరేవు పనులను మాజీ మంత్రి,నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పరిశీలించనున్నారని తెలియజేశారు. మంగళవారం ఉదయం 10:00 గంటలకు రామాయపట్నం పోర్టును సందర్శించనున్నారని తెలిపారు.



## కనకదుర్గ దేవి ఆలయంలో శరన్నవరాత్రులు



**యాదాద్రి భువనగిరి జిల్లా,ఆత్మకూర్ (ఎం)(నమస్తే హైదరాబాద్):**ఆత్మకూరు మండల కేంద్రం లో ని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో శరన్నవరాత్రుల పూజలు సోమవారం రోజున ప్రారంభమైనవి మొదటి రోజున అమ్మవారిని శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ తో పూజలు నిర్వహించారు. ఈ దేవి శరన్నవరాత్రుల కార్యక్రమం ని ఆలయ ధర్మకర్తలు ఏనుగు సురెందర్ రెడ్డి - సుగంధిని దంపతులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపీ ప్రతికంఠం హేమలత రాజు కోల లక్ష్మయ్య గ్రామ ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

## దాచేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సౌర శక్తి ప్రారంభోత్సవం



**నమస్తే హైదరాబాద్):** దాచేపల్లి మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన 4-యూనిట్ల సౌరశక్తి ఆధారిత బ్యాటరీ వ్యవస్థను సోమవారం డీఎస్పీ బి.ఎల్.ఎన్. జగదీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఆధునికీకరణ దిశగా, హరిత శక్తి వినియోగంలో ఇది ఒక గర్వకారణమైన ముందడుగు అన్నారు. అనంతరం క్రొత్తగా నిర్మించిన కంప్యూటర్ రూమ్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో దాచేపల్లి సిఏ పొన్నూరు.భాస్కర్, ఎస్ఐలు పాపారావు, సౌందర్ రాజన్, తిరుపతి రావు పాటు దాచేపల్లి పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కనుల పండువుగా దేవీ నవరాత్రుల మహోత్సవాలు.



**నమస్తే హైదరాబాద్):** నకరికల్లు మండలం నర్సింగపాడు గ్రామం నందు వేంచేసి యున్న "శ్రీ అయ్యప్ప సహిత గంగా అన్నపూర్ణా సమేత మరకత లింగ చంద్రమౌళీశ్వర స్వామి" దేవస్థానం నందుసోమవారం వైభవంగా ప్రారంభమైన 8 వ శరన్నవరాత్ర మహోత్సవములు.

ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పమిడిమర్రి శ్రీనివాసశర్మ మాట్లాడుతూ ది.22-09-2025 నుండి ది 02-10-2025 వరకు ప్రతిరోజు అమ్మవారికి విశిష్టమైన వివిధ పూజలు జరుగునని మరియు రుద్రహోమం,చండీపారాయణం,సహస్రనామార్చన,హారతి,మంత్రపుష్పం, తీర్ధప్రసాదాల వితరణ జరుగునని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,కార్పోరేటర్ బన్నాల గీత ప్రవీణ్

### -ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ లకు కృతజ్ఞతలు తెలిపిన మల్లేష్, సంధ్య





**ఉప్పల్, సెప్టెంబర్ 22 ( నమస్తే హైదరాబాద్):** అనారోగ్యంతో హాస్పిటల్లో అడ్మిట్ అయిన చిల్కానగర్ డివిజన్ లోనీ గణేష్ నగర్ నివాసులు మల్లేష్,సంధ్య లకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో హాస్పిటల్ కి ఆయన ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి యోగ క్షేమాలు తెలుసుకొని వారికి కార్పొరేటర్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. అనంతరం మల్లేష్, సంధ్యా లకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని వారికి ధైర్యం చెబుతూ అభయం ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి ,కోకొండ జగన్, చర్యల శ్రీనివాస్,శ్యామ్,బంటి తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజ లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు





**ఉప్పల్, సెప్టెంబర్ 22 ( నమస్తే హైదరాబాద్):** దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ మహంకాళి దేవాలయం,పోచమ్మ దేవాలయం లో అమ్మవారిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మహంకాళి దేవాలయం ఛైర్మెన్ తెల్కల మోహన్ రెడ్డి ,ఈగ ఆంజనేయులు ,భాస్కర్ ,గుమ్మడవెల్లి కృష్ణ, మంద మురళి కృష్ణారెడ్డి, అన్నపు రెడ్డి కృష్ణారెడ్డి, కన్యమైన నరేష్, షాగా శేఖర్ ,కర్ణ ముదిరాజ్,గౌరిగ బీరప తదితరులు పాల్గొన్నారు.

## జక్కుల నాగరాజు మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.







**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని బైరాన్పల్లి గ్రామానికి చెందిన జక్కుల నాగరాజు నిన్న రాత్రి సమయంలో బైక్ ఆక్సిడెంట్స్ లో మరణించగా నేడు మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ ఛైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్, రెమిడీ నితిన్ రెడ్డి గడ్డం అరుణ్, కేతపాక భగత్, సౌరం చరణ్, తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ చవక.. ఇక్కడ ప్రియం

ఉల్లి, టమాటా ధరలు హడలెత్తిస్తున్నాయి. సామాన్యులు కొనడానికి ఇబ్బంది పడే పరిస్థితి ఉంటోంది. ఉల్లి పండించే కర్నూలు, శంకరాపల్లె, సదాశివునిపేట తదితర రాయలసీమ ప్రాంతాల్లో కిలో 50పైసల వంతున లభిస్తుంటే... మన జిల్లా కేంద్రంలోని శ్రీకాకుళం రైతుబజారులో రూ.17, మిగిలిన ప్రాంతాల్లో రూ.20 నుంచి రూ.25 మధ్య వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఏటా ఏప్రిల్ నుంచి గోల్టీ, గోల్టా, బళ్లారి రకాల ఉల్లి జిల్లాకు వస్తోంది. జనవరి నుంచి మార్చి వరకు మహారాష్ట్ర నుంచి వస్తుంది. జిల్లాలో రోజుకు పది లారీల్లో సుమారు 300 టన్నుల ఉల్లి కర్నూలు ప్రాంతం నుంచి వస్తోంది. ఇది ఎక్కువగా గృహ అవసరాలు, హోటళ్లు, దాబాలు, వసతిగృహాలకు సరఫరా అవుతోంది. జంటపాయి, పేడు ఉల్లి, గోల్టా, గోల్టీ, బళ్లారి, ఇండియా బళ్లారి రకాల ఉల్లిని జిల్లాలో వినియోగిస్తున్నారు. కర్నూలు మార్కెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి ఇటీవల 60,570 క్వింటాళ్ల ఉల్లిని సేకరించింది. అందులో 3,707 టన్నులను వివిధ జిల్లాల్లో రైతుబజార్లకు పంపిణీ చేశారు. ఒక్క కర్నూలు మార్కెట్‌లోనే 2,350 టన్నుల ఉల్లి బస్తాలు కుప్పలుగా పడి ఉన్నాయి. కానీ ఇక్కడ పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. ధర అధికంగా ఉంటోంది.

# తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప వేడుకలు బతుకమ్మ, దసరా పండుగలు ఎమ్మెల్యే నాగరాజు....

**భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, పార్కింగ్, ఆరోగ్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలి...**

**గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నా దృష్టికి తీసుకురావాలన్న ఎమ్మెల్యే నాగరాజు..**

**ప్రజలకు అసౌకర్యం కలగకుండా పండుగలు శాంతియుతంగా, ఆనందంగా జరగేలా అధికారులంతా సమన్వయంతో పనిచేసి, ప్రజలు సంతోషంగా పండుగలను జరుపుకునేలా కృషి చేయాలని స్పష్టం చేసిన ఎమ్మెల్యే నాగరాజు ...**








**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నందు అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధ్యక్షతన వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల పరిధిలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ ఏర్పాట్ల గురించి సమీక్ష సమావేశం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...

అదే విధంగా హాసన్పర్తి ఎంపీడీవో కార్యాలయ సమీపం లోని ట్రైనింగ్ సెంటర్ నందు హసన్పర్తి, ఐనవోలు మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ ఏర్పాట్ల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు....

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ :%-....

%"సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగలు తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప వేడుకలు. ప్రజలు భారీగా పాల్గొనే ఈ పండుగలకు సంబంధించి భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, పార్కింగ్, ఆరోగ్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తున్నాను. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పండుగలు శాంతియుతంగా, ఆనందంగా జరగేలా చూడాలి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు. ఈ సందర్భంగా అధికారాలకు పలు సూచనలు సలహాలు చేశారు....

అధికారులంతా సమన్వయంతో పనిచేసి, ప్రజలు సంతోషంగా పండుగలను జరుపుకునేలా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు...

అలాగే గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నా దృష్టికి తీసుకురావాలనీ అన్నారు. ప్రతి 2 నుంచి 3 నెలల ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించుకొని గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేసుకుందాం అన్నారు..

ఈ సమావేశంలో జెడ్పీసీఈవో రామ్ రెడ్డి, డీపీఓ కల్పన, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఎంపీడీవోలు శంకర్ నాయక్, వెంకటరమణ, కరుణాకర్ రెడ్డి, ఎంవో రఘుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు....

# జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మ హత్య యత్నం.



**నమస్తే హైదరాబాద్ :** నరసరావుపేట మండల పరిధిలో గల జొన్నలగడ్డ గ్రామానికి చెందిన చట్టు బ్రహ్మయ్య తన గ్రామం లో తనకు ఉన్న 50 గజాల స్థలం ను గతం లో విధులు నిర్వహించిన గ్రామ పంచాయతీ సెక్రటరీ వేరే వారి పేరు మీద ఎక్కించటం తో మన స్థాపం చెందుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గడ్డి మందు తాగి ఆత్మ హత్య యత్నం పాల్పడ్డారు.వెంటనే స్పందించిన అధికారులు, పోలీసులు బాధితుడిని స్థానిక లింగం గుంట్ల లోని ప్రభుత్వ అసూపత్రికి తరలించారు.

# దసరా నవరాత్రి ఉత్సవాల ప్రారంభం

## మొదటిరోజు పసుపు కుంకుమ అలంకారంలో చౌడేశ్వరి దేవి.!!



**నమస్తే హైదరాబాద్ :** దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని మండల కేంద్రమైన పెద్దవడుగూరు బస్టాండ్ వద్దనున్న చౌడేశ్వరి దేవి దేవాలయం నందు నవరాత్రులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విజయ దశమి దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు 11 రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారని శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు చౌడేశ్వరి దేవి శరన్నవరాత్రులు 11 రోజులపాటు అమ్మవారిని ఒక్కరోజు ఒక్క రూపంలో అలంకరించి పూజిస్తామని అన్నారు. నవరాత్రుల్లో దేవిని పూజిస్తే పది జన్మల పాపాలు తొలగిపోతాయని ప్రగాఢ నమ్మకం.శరన్నవరాత్రులలో భాగంగా పసుపు, కుంకుమ అలంకారంలో చౌడేశ్వరి దేవి దర్శనమిస్తుంది.

# ఎంజీఎం ఆస్పత్రిలో జ్యోతిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు...

**జ్యోతి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని నిమ్స్ కి పంపించాలని ఆదేశించిన ఎమ్మెల్యే నాగరాజు...**





**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని అయోధ్య పురానికి చెందిన ఇలాసారపు జ్యోతి ఈ నెల 17న తీవ్ర జ్వరంతో ఎంజీఎం ఆస్పత్రిలో చేరికైంది. చికిత్స నిర్వహించిన వైద్యులు రక్తం ఎక్కించాల్సిందిగా సూచించారు ఈ క్రమంలో జ్యోతి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు. రక్తం తక్కువగా ఉండడం రక్త కణాల సంఖ్య పడిపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎక్కించాలని జ్యోతి బంధువులకు సూచించారు. ఎంజీఎం ఆస్పత్రిలోని రక్త నిధి నుండి రక్తాన్ని తీసుకురాగా ఓ పాజిటివ్ కు బదులుగా వైద్యులు బి పాజిటివ్ ఎక్కించారు అనే విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నేడు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండంగా ఆమెను పరామర్శించగా ప్రస్తుతం జ్యోతి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మరింత మెరుగైన వైద్యం అందించడం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించాలని వైద్యులను కోరి వెంటనే నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి తక్షణమే నిమ్స్ ఆసుపత్రికి పంపించాలని వైద్యులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన వైద్యుల పై చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు..

ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఆర్ ఎమ్ ఓ అశ్విన్, వైద్యులు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, గడ్డం అరుణ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# అసెంబ్లీలోని చాంబర్ నందు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసిన ఎమ్మెల్యే జెసి



**నమస్తే హైదరాబాద్** :అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు, కొత్త రోడ్ల ఏర్పాటుకు మరియు నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ని కలసి నియోజవర్గ రోడ్ల అభివృద్ధి గురించి వినతి పత్రం అందజేసిన తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మెల్యే జె.సి అస్మిత్ రెడ్డి ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి తొందర్లో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. జె.సినాగిరెడ్డి తాగునీటి పథకంలో వాటర్ ఫ్లో మీటర్స్ ఏర్పాటు చేసిన విధానాన్ని ఆర్.డబల్.ఎస్ అధికారుల ద్వారా తెలుసుకున్న పవన్ కళ్యాణ్ జె.సి.అస్మిత్ రెడ్డి తో ఈ విషయంపై ఆరా తీశారు.

# మానవజీవకోటికి ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందించటమే ప్రకృతి వ్యవసాయ ధ్యేయం.



(రాజుపాలెం) ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేయడం భూమి ఆరోగ్యంగా ఉండి రైతులకు మంచి దిగుబడులు అందుతాయని పలనాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అన్నారు. పల్నాడు జిల్లా క్రోసూర్ సబ్ డివిజన్లోని రాజుపాలెం మండలంల కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ రైతు కె. నాగేశ్వరావు ప్రకృతి వ్యవసాయ పంట పొలాలను సోమవారం సదర్శించారు.రాజుపాలెం గ్రామం లో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్నటువంటి ఆరు ఎకరాల భూమిలో బెండ, కాకర, బీర, బంతి,చామంతి, బొప్పాయి, గోరుచిక్కుడు, చిక్కుడు, టమోటా, కాకర, దోస, బీర, మొక్కజొన్న, ఫైలేర్ మోడల్ లో పలు రకాల పంటలను సాగు చేసే విధానాలను, పంటలపై పిచికారి చేసిన కషాయాల గురించి తెలియపరచడం జరిగింది. పలు రకాలైన కూరగాయలు టమాట, వంగ,చిక్కుడు, బంతి, మిరప, పంటలను పరిశీలించారు. ఏటీఎం మోడల్ లో 20 సెంట్లు భూమిలో పండిస్తున్నటువంటి దుంప జాతి, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు సాగు విధానాన్ని పరిశీలించి ఈ మోడల్ లో నెలకు 5000 నుంచి 7000 రూపాయల వరకు ఆదాయం వస్తుందని, అదే విధంగా ఎటువంటి రసాయనాలు వాడని ఆరోగ్య ఉత్పత్తిలో నేరుగా మా పొలం వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారని, ఆహార ఉత్పత్తులు ఆహార ఉత్పత్తులు తినటం వల్ల రైతులందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ప్రస్తుతం ఉన్న కాల పరిస్థితుల ప్రకారం భూమి ఆరోగ్యంగా ఉండాలంటే రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేస్తే భూమి ఆరోగ్యము, ఆరోగ్య పోషణ లభిస్తుందని తెలిపారు. అనంతరం ఈరోజు జరిగిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల్లో పండిస్తున్నటువంటి పలు రకాల పంటలు, కూరగాయలు, ఆకుకూరలు, రైతులు పండించే విధానం, పద్ధతులు బేస్ గా ఉన్నాయని తెలియపరిచారు. రైతులందరూ తమ పొలంలో ముందుగా ప్రకృతి వ్యవసాయ ప్రధాన సూత్రమైన 25 నుండి 30 రకాల విత్తనాలు పొలంలో చల్లి 45 రోజుల తర్వాత కలయిదున్నడం ద్వారా భూమి కావలసిన సూక్ష్మ పోషకాల అభివృద్ధి చెంది, భూమి ఆరోగ్యంగా ఉండి అంట దిగుబడి కూడా పెరుగుతుందని, చేసినటువంటి రైతుల అనుభవం ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండలం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మంగళవారం -23 సెప్టెంబర్ 2025

## వైకాపా అసత్యప్రచారాలు నమ్మవద్దు: కీర్తి పూర్ణ



**నమస్తే హైదరాబాద్ :** చల్లారెడ్డి పాలెం గ్రామ రైతు భరోసా కేంద్రం నందు సోమవారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కీర్తి పూర్ణ పాల్గొని రైతులకు యూరియా పంపిణీ ను పర్యవేక్షించారు. యూరియా సక్రమంగా అందుతుందా లేదా అని ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కీర్తి పూర్ణ మాట్లాడుతూ యూరియా పై వైయస్సార్ పార్టీ అసత్యపు ప్రచారాలు చేస్తుందని అన్నారు. తమ సచివాలయం ప్రజలు రైతులందరూ ఎలాంటి కొరత లేకుండా యూరియా తీసుకు వెళుతున్నారని చెప్పారు. తమ ఎమ్మెల్యే కొండయ్య సారధ్యంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారని కీర్తి పూర్ణ తెలియజేశారు. అవసరమైతే యూరియా రైతు భరోసా కేంద్రానికి తగినంత వస్తుందని ఆయన పేర్కొన్నారు.

# అంధకారంలోనే ఎలమంచిలి

### రెండో రోజూ విద్యుత్ సరఫరాకు నోచుకోని పలు ప్రాంతాలు
### విరిగిన స్తంభాలు, తెగిన వైర్ల పునరుద్ధరణ పనుల్లో సిబ్బంది బిజీ



**నమస్తే హైదరాబాద్ :** ఎలమంచిలి పట్టణంలోని పలు ప్రాం తాల్లో సోమవారం రాత్రి కూడా అంధకారం లోనే వున్నాయి. విద్యుత్ సరఫరా పునరుద్ధ రణకు విద్యుత్, మునిసిపల్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది యుద్ధప్రాతిపదికన చర్యలు చేపపట్టినప్పటికీ గాంధీనగర్, ఎల్ఐసీ కార్యాలయం రోడ్డు, ఎంపీడీవో కార్యాలయం రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ జంంక్షన్, పోస్టాఫీసు రోడ్డు ప్రాంతాల్లో సోమవారం రాత్రి పది గంటలకు కూడా కరెంటు రాలేదు. ఆదివారం మధ్యాహ్నం ఈదురు గాలులతోపాటు భారీ వర్షం కారణంగా చెట్లు కూలిపోయి విద్యుత్ వైర్లుపై పడడంతో స్తంభాలు విరిగిపోయిన విషయం తెలిసిందే. విద్యుత్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి పునరుద్ధరణ పనులు చేపట్టారు. అర్ధరాత్రి 12 గంటలకు మిలట్రీ కాలనీ, కొత్తపేట, కోర్టుపేట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. పట్టణంలో మిగిలిన ప్రాంతమంతా అంధకా రంలోనే వుంది. దీంతో ఉక్కపోత, దోమల బెడదతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది సోమవారం ఉద యాన్నే రంగంలోకి దిగి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు చేపట్టారు. ప్రధాన రహదారి వెంబడి వున్న ప్రాంతాలతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మిగిలిన ప్రాంతాల్లో సాధారణ వినియోగ దారులతోపాటు విద్యుత్‌పై ఆధారపడి వ్యాపారాలు చేసే వారు ఇబ్బంది పడ్డారు.

విద్యుత్ శాఖకు రూ.30 లక్షలకుపైగా నష్టంఈదురుగాలుల కారణంగా విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లింది. పట్టణంలో గాంధీనగర్, కొత్తపేట, పెదపల్లిరోడ్డు, నాగేంద్ర కాలనీ, మెయిన్ రోడ్డు, ఎల్ఐసీ కార్యాలయం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్డు, తులసీనగర్, ద్వారకానగర్, పోస్టాఫీసు కార్యాలయం రోడ్డు, సీహెచ్‌సీ ప్రాంతంతోపాటు కొక్కిరాపల్లి, అగ్రహారం ప్రాంతాల్లో విద్యుత్ విద్యుత్ స్తంభాలు విగిపోయి వైర్లు తెగిపోయాయి. మొత్తం మీద రూ.30 లక్షలకుపైగా నష్టం వాటిల్లినట్టు అంచనా వేస్తున్నామని విద్యుత్ శాఖ ఏఈ కనకరాజు తెలిపారు.



## స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసిన కీర్తి పూర్ణ

చల్లారెడ్డి పాలెం లో సోమవారం స్థానిక రేషన్ షాపు నందు సోమవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణ పాల్గొని ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ ను మరింత సులభంగా పొందవచ్చు అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య నేతృత్వంలో నియోజకవర్గంలో రేషన్ సరఫరా సక్రమంగా జరుగుతుందని ఆయన చెప్పారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పంపిణీ ప్రక్రియ జరుగుతుందని కీర్తిపూర్ణ తెలియజేశారు.


## ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రజలకు కమ్యూనిటీ హాల్, పార్కు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 22 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా ఇంఛార్జి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థలాన్ని రక్షించి ప్రజా ఉపయోగ కోసం వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నేహ్రూనగర్ కాలనీకీ ఎదురుగా, ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టి ఎస్ ఐ సి సికీ సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44, 45 లోని ఎన్ ఎఫ్ సి వారు వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలము కబ్జాలకు గురవుతున్నదని, స్థలాన్ని అప్పట్లో టీఎస్ఐఐసి మౌలాలి ఐలా వారికీ ప్రభుత్వం వారు అప్పగించడం జరిగిందని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు, పార్కును అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని, స్థానిక ప్రజల కోరిక మేరకు తమరిని కోరడమైనదని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఎన్ ఎఫ్ సి అనుకోని కడుతున్న ప్రవారీ గోడ ని ఆపాలని కోరారు.వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ , రాచకొండ సీపీ లకు కి ఫోన్ చేసి పనులు ఆపాలని ఆదేశించడం జరిగింది.సానుకూలంగా స్పందించడం తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మి నారాయణ, నాగరం బాబు , దుర్గయ్య, బాలు నాయక్ శంకర్ నాయక్, రవి గంగాధర్, రమణ మరియు బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం చైర్ పర్సన్ గా కొత్త శ్రీప్రియ నియామకం



**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ జిల్లా లోని ఎరువుల నియంత్రణ ప్రయోగశాలలో వ్యవ సాయ అధికారిణిగా పనిచేస్తున్న కొత్త శ్రీప్రియ కు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం చైర్ పర్సన్ గా హైదరాబాద్ నాంపల్లి లోని ఆ సంఘం భవనంలో ఆదివారం జరిగిన సమావేశంలో నియామకఉత్తర్వులు అందజేశారు. గతంలో వరంగల్ జిల్లాలో ఉమెన్స్ డే వంటి కార్యక్రమాలు నిర్వహించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారని తెలిపారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ గా నియామకం పొందిన కొత్త శ్రీప్రియ మాట్లాడుతూ నాపై నమ్మకంతో చైర్ పర్సన్ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.




## రైతు సంఘాల వ్యాపార అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం.





**నమస్తే హైదరాబాద్ :** తనకల్లు మండలం చైతన్య ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ కార్యాలయ ప్రాంగణంలో హీపర్ మరియు నవజీవన్ సంస్థల సహాయ సహకారంతో అధ్యక్షురాలు తులసమ్మ అధ్యక్షతన రైతు సంఘ 2025-2026 ఆర్థిక సంవత్సర వ్యాపార అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ హిపర్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రాజెక్ట్ అధికారి హసీనా మరియు నవజీవన్ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ షర్మిల ఇవ్వడం జరిగినది.పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం వ్యాపార సంస్థలకు అనుసంధానించడ%శీ%, దళారి వ్యవస్థను తగ్గించి నేరుగా అమ్ముకోవడం వ్యవసాయంలో మెలకువలు నేర్పించడం పెట్టుబడి తగ్గించి ఆదాయం పెంచుకోవడానికి ప్రకృతి వ్యవసాయం చేపట్టడం తదితర అంశాల గురించి తెలియజేయడం జరిగింది. కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటైన పాలకవర్గ సభ్యులలో అధ్యక్షులకు కోశాధికారికి ఆర్థిక లావాదేవీల నిర్వహణకు అనుమతి ఉంటుందని మిగిలిన మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు ఆర్థికపరమైన లావాదేవీలు చేయవచ్చునని తెలిపారు. పాలకవర్గ సభ్యులలో మార్కెటింగ్ కమిటీ కొనుగోలు కమిటీ పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసుకోవచ్చని శిక్షణలో తెలియజేశారు. ఈ కమిటీలు సమర్థవంతంగా పనిచేస్తే కంపెనీ అభివృద్ధి బాటలో పయనిస్తుందని రైతుల ఆర్థిక అభివృద్ధికి పునాదులు వేసినట్లు ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి చైతన్య కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటైన సంఘాలలో 10 గ్రామపంచాయతీల నుండి పంచాయతీకి ఇద్దరు చొప్పున ప్రకారం 20 మంది హాజరు కావడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో చైతన్య ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ కంపెనీ అధ్యక్షురాలు తులసమ్మ కోశాధికారి అమరావతి బోర్డు సభ్యులు పర్వీన్,చంద్రప్ప,మాజీ చైర్మన్ జె.చంద్ర, చంద్రశేఖర్ నాయుడు,బీరప్ప రైతులు నవజీవన్ సంస్థ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ఉదయ శేఖర్ హాజరు కావడం జరిగినది.

## తూతూ మంత్రంగా ఆర్ అండ్ బి గుంతలకు మరమ్మత్తులు



**నమస్తే హైదరాబాద్ :** సత్తనపల్లి అమరావతి వెళ్లే ప్రధాన కాలచక్రా రహదారిలో పెదకూరపాడు గ్రామంలోని పాటిబండ్ల వెళ్లే మార్గం వద్ద గల మసీదు దగ్గరలో ఆర్ అండ్ బి రోడ్డుపై ఇటీవల భారీగుంట ఏర్పడింది దానిని అధికారులు తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేశారు అది ఇప్పుడు మరల పెద్ద గుంతగా మారింది వాహనదారులు, ప్రయాణికులు వేదనకు గురవుతున్నారు గతంలో ఈ గుంట వద్ద ఇద్దరు ముగ్గురు గ్రామంలో యాక్సిడెంట్లు కు గురై చనిపోవడం జరిగింది అంతేకాకుండా ఈ రహదారిలో రైస్ గూడెం దగ్గర్లో మరొక గుంత ఏర్పడింది అధికారులు తూతూ మంత్రంగా గుంతను పూడ్చారని పకడ్బందీగా మరమ్మత్తులు చేపట్టలేదని ప్రజలు అంటున్నారు మరోపక్క గుంటూరు వెళ్లే రోడ్డు బ్రిడ్జి నిర్మాణం అని, గ్రామంలోని రైల్వే స్టేషన్ కి వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మాణం అని, రోడ్లకు ఇరువైపులా పూర్తిగా రోడ్డుపై మెటల్ లేపారు అంతేకాకుండా ఇదే రహదారిలో అమరావతి మండలం లింగాపురం గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మించి రోడ్డుకు ఇరువైపులా మెటల్ లేపి మరల రోడ్డు వేయటం మరిచిపోయారు వర్షం పడితే ఈ ప్రాంతంలో రగడ రగడే, చిత్తడి చిత్తడే, ఆల్రెడీ వర్షాకాలం కాబట్టి ఇప్పుడు ఈ రోడ్డు ప్రాంతాలు చిత్తడిగా మారినాయి అటువైపు చూసే అధికారే లేడు ప్రజలు సంబంధిత అధికారులు ఈ ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు మరో పక్క కాంట్రాక్టర్లు బిల్లులు రాక విలవిల తన్నుకులాడుతున్నామని అంటున్నారు

# రైతుల కష్టాలను గుర్తించి తగిన న్యాయం చేయాలి..

## రైతుల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి




**నమస్తే హైదరాబాద్ :** రైతుల కష్టాలను గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరుతూ అసెంబ్లీలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తన గళాన్ని సోమవారం వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి నవమాసాలు మోసి జన్మనిస్తే, రైతులు ఆరుకాలం శ్రమించి పంట పండించి అన్నం అందిస్తున్నారని ఆయన వివరించారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కురిసిన సమృద్ధి వర్షాల కారణంగా అన్ని జలాశయాలు నిండిపోయి రైతాంగం ఉత్సాహంగా పంటలు వేసిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఖరీఫ్ సీజన్‌లో దాదాపు లక్ష 80 వేల ఎకరాల్లో పంటలు సాగు జరిగాయని తెలిపారు. గత రబీ సీజన్‌లో లక్ష క్వింటాళ్ల వరి సివిల్ సప్లైస్ శాఖ ద్వారా సిఎంఆర్ కింద ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. ఈ ఖరీఫ్‌లో పండిన ధాన్యం విషయంలో ఒక్క క్వింటా కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా రైతులు దళారులపై ఆధారపడాల్సి వచ్చిందని, ప్రతి క్వింటాకు రూ.583 నష్టం వాటిల్లుతోందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం ఒక్కో పుట్టి ధర రూ.19,725 ఉండగా, రైతులు మార్కెట్‌లో రూ.14,000కే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వివరించారు. ఇక అకాల వర్షాల కారణంగా చాలా వరి పంటలు నేలకూలిపోవడంతో రైతులకు మరింత నష్టం వాటిల్లిందని, దళార్లు దీనిని ఆసరాగా చేసుకుని రేట్లు మరింత తగ్గిస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సివిల్ సప్లైస్ శాఖ వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కనీసం కొన్ని క్వింటాలైనా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేస్తే దళార్ల ఆధిపత్యం తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. రైతాంగం పక్షాన నిలబడే ప్రభుత్వంగా తగిన చర్యలు తీసుకోవాలని, రైతులను ఆదుకునే విధంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు కోరారు.

**నమస్తే హైదరాబాద్ :** హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాధి మరియు మాదకద్రవ్యాలు సమూల నిర్మూలనే లక్ష్యంతో సమాజం నుండి వాటిని పారుద్రోలంతవరకు విస్తృతస్థాయిలో ఉ దృతంగా క్షేత్రస్థాయి వరకు గ్రామ గ్రామానికి వీధి వీధికి వివిధ కళారూపాల ద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రింట్ మీడియా ద్వారా పాటల ద్వారా గేయాల ద్వారా నాటికల ద్వారా సాధ్యమైనంత ప్రక్రియలో ప్రజలు ప్రజలు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిని కాకుండా, మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు రూపొందించిన ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేట్, కమ్యూనికేషన్ (ఐఇసి) అవగాహన కార్యక్రమంలో లక్ష్యం అని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జిల్లాల్లో దేశంలో ఒక్క హెచ్ఐవి ఎయిడ్స్ కేసు నమోదు కాకుండా మాదకద్రవ్యాలు లేని సమాజ నిర్మూలించటం మనందరి కర్తవ్యం అని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ పేర్కొన్నారు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా సోకుతుంది దానికి ఎలా దూరంగా ఉండాలి హెచ్ఐవి ఎయిడ్స్ బాధ్యత లెక్క సేవలు ఎలా జరుగుతున్నాయి మాదకద్రవ్యాలు వినియోగం వల్ల కలుగు నష్టాలపై సోమవారం హెల్ప్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టీ ఐ ఉమ్మడి ప్రకాశం జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం (దిశ)



నాగులప్పలపాడు మండలం, నాగులప్పలపాడు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో కళాజాతరా కార్యక్రమాన్ని కళాజాతర కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో నాగులపులపాడు హెల్ప్ టి ఐ ఔట్రిచ్ వర్కర్ ఎం మాలేశ్వరి శ్రదితరులు పాల్గొన్నారు...

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ జెవి.సంతోష్ గారు.



**నమస్తే హైదరాబాద్ :** ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 114 ఫిర్యాదులు అందాయి.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని శ్రీ అడిషనల్ ఎస్పీ గారు సూచించారు.

బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందినటువంటి మొగిలి అద్దెయ్య అను అతనికి వెల్లటూరు రోడ్డు వినుకొండ రోడ్డులో మెస్సర్స్ విజయలక్ష్మి పెట్రోలియమ్స్ పెట్రోల్ బంకు ఉన్నట్లు, అయితే గత రెండు నెలల నుండి బొల్లాపల్లి మండలం గుట్లపల్లి గ్రామానికి చెందిన గోపి మరియు రామయ్య తిరువూరు డీజిల్ ను మినీ లారీలో ఎక్కడి నుండో తీసుకువచ్చి వారి పెట్రోలు బంకు పరిధిలో గవర్నమెంట్ వారు నిర్ణయించిన ధర కన్నా తక్కువ రేటుకు అల్ అధికారికంగా ఎటువంటి పర్మిషన్లు లేకుండా అవసరమైన చోట మరియు చుట్టుపక్కల పల్లెటూర్లకు డీజిల్ లారీని తీసుకువెళ్లి విక్రయాలు జరుపుతున్నట్లు దాని వలన అన్ని ఫీజులు ప్రభుత్వమునకు చెల్లించి అధికారికంగా పెట్రోల్ బంకు పెట్టుకున్న ఫిర్యాదికి ఆర్థికంగా నష్టం చేకూరుస్తున్నట్లు కావున వారిపై చర్య తీసుకుని అక్రమ డీజిల్ వ్యాపారాన్ని నిలుపుదల చేసి న్యాయం చేయవలసిందిగా శ్రీ అడ్మిన్ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

నరసరావుపేట పట్టణంలోని పల్నాడు బస్టాండ్ జి.బి.ఆర్ హాస్పిటల్ ప్రక్కన ఎంజే అసోసియేట్స్ అను పేరుతో అమీర్, అతని తండ్రి మస్తాన్, అతని సోదరుడు భాష అనువారు ఆఫీసు ఏర్పాటు చేసినట్లు,అంతట నరసరావుపేట పట్టణానికి చెందిన ఇనకొల్లు వాసు మరియు జొన్నలగడ్డ గ్రామానికి చెందిన సిలివేరి వేమలయ్య అనువారు (ఫిర్యాదులు) ఇద్దరు మరియు వారితోపాటు మరో నలుగురు స్నేహితులు కలిసి ఇండ్ల లోన్లు ఇప్పిస్తామని నమ్మించగా సుమారు 50 లక్షల రూపాయలు ఇచ్చినట్లు ఆ తదుపరి ఇండ్ల లోన్ ఇప్పించమని పలుమార్లు కోరిననూ అమీర్, అతని తండ్రి, అతని సోదరుడు లోన్ ఇప్పించకుండా మేము లోన్ ఇప్పించము, మీకు చేతనైంది చేసుకోండి, మీకు దిక్కు ఉన్న చోటు చెప్పుకోండి అని బెదిరించి ఈ డబ్బుల గురించి అడిగితే మీ ప్రాణాలు తీస్తామని బెదిరిస్తున్నందుకు గాను వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయవలసిందిగా శ్రీ అడ్మిన్ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

మాచవరం మండలం నాగేశ్వర పురం తండా గ్రామానికి చెందిన గోగులోతు కుమారి భాయి చిల్లర షాపు నడుపుకొని జీవనం సాగిస్తున్నట్లు,అయితే పిల్లుట్ల గ్రామానికి చెందిన వేముల అంకమ్మ రావు ఏ అభి అను అతను ఐదు సంవత్సరాల క్రితం ఫిర్యాదిని ప్రేమిస్తున్నానని చెప్పి కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానం నందు వేముల అంకమ్మ రావు తరుపున బంధువుల సమక్షంలో వితంతు వివాహం చేసుకున్నట్లు,ఫిర్యాది భర్త ఆయన వేముల అంకమ్మరావు ఫిర్యాది ని నమ్మబలికి వ్యవసాయ భూమి అయిన 0.50 సెంట్లు అమ్మగా వచ్చిన నగదు తీసుకున్నట్లు మరియు ఫిర్యాది దాచుకున్నటువంటి మూడు లక్షల రూపాయల నగదు ఫిర్యాది అత్త అయిన శివ పార్వతి మరియు ఫిర్యాది బావ అయిన వేముల పవన్ తీసుకొని ఫిర్యాది ని అసభ్యకరమైన పదజాలంతో దూషించి, కొట్టి నీకు దిక్కున చోట చెప్పుకో అని చెప్పి బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు,ప్రస్తుతం ఫిర్యాది మరియు ఫిర్యాది భర్త అయిన వేముల అంకమ్మ రావు సుమారు రెండు నెలల నుంచి వేరు వేరుగా జీవిస్తున్నట్లు, కావున ఫిర్యాది ని నమ్మించి మోసం చేసి ఇబ్బందులకు గురిచేస్తున్న ఫిర్యాది భర్త మీద మరియు అతని అనుచరుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనవలసిందిగా శ్రీ అడ్మిన్ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

ముప్పాళ్ళ మండలం మాదల గ్రామానికి చెందిన ముత్తినేని నరేంద్ర అను వ్యక్తి సుమారు రెండు సంవత్సరముల క్రితం వ్యవసాయ అవసరాల నిమిత్తం 12 సవర్ల బంగారు వస్తువులను ముత్తూట్ ఫైనాన్స్ నందు తాకట్టు పెట్టి 5,00,000/- రూపాయలు లోన్ తీసుకున్నట్లు,తదుపరి వడ్డీలు 2,30,000/- రూపాయలు చెల్లించినట్లు,మిగిలిన కిస్తీ ల తాలూకా డబ్బులు పూర్తిగా చెల్లిస్తాను బంగారు వస్తువులు ఇవ్వమని ఫిర్యాది అడుగగా సదరు ముత్తూట్ ఫైనాన్స్ వారు బంగారు వస్తువులు కనబడుట లేదు అని ఇబ్బంది పెడుతున్నందుకు గాను వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఫిర్యాదు బంగారు వస్తువులు ఇప్పించవలసిందిగా శ్రీ అడ్మిన్ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

చిలకలూరి పట్టణం లోని %వీ.ఎ%. నారాయణపురం ఆర్టీసీ కాలనీ నందు నివాసం ఉంటున్న దేవరపల్లి. ఝాన్సీ రాణి అను ఆమెకు ఇద్దరు కుమారులు సంతానం. ఫిర్యాది మొదటి కుమారుడు ఇటీవలే మరణించగా, తన రెండవ కుమారుడైన తిరువీధుల చైతన్య,28 సం, అను అతను 2022 వ సంవత్సరంలో శ్రీకృష్ణ డెలికేసి ఉడిపి వెజ్ ఫ్యామిలీ రెస్టారెంట్, పెబ్బేరు బైపాస్ లో ఉన్న హొటల్ నందు క్యాషియర్ పని చేయుటకు వెళ్లినట్లు, అప్పటినుండి ఇప్పటివరకు ఫిర్యాది కుమారుడి ఫోన్ రింగ్ అవుతున్నప్పటికీ ఎవరూ లిఫ్ట్ చేయకుండా ఉన్నట్లు, తరువాత ఫిర్యాది వెళ్లి హొటల్ యజమానిని అడుగగా కొద్ది రోజులు మా వద్దనే పనిచేసి తరువాత ఎటు వెళ్ళాడో తెలియదు అని చెప్పినట్లు,కావున వృద్ధాప్యంలో ఉన్న ఫిర్యాది భర్త ఆరోగ్యం సరిగా లేనందున తన కుమారుడి ఆచూకీ తెలిపి తన వద్దకు చేర్చవలసిందిగా శ్రీ అడ్మిన్ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు.

ఈ %ూ+=ూ% కార్యక్రమం నందు అదనపు ఎస్పీ (పరిపాలన) %జీఎ%.సంతోష్ గారితో పాటు నరసరావు పేట మహిళా పోలీస్ స్టేషన్ %ఇూ్రా వీ%.వెంకటరమణ గారు పాల్గొన్నారు.

# దేవుడి దగ్గర నాటకాలు ఆడారు.. పరకామణి ఘటనపై సిట్ విచారణకు ఆదేశిస్తాం..





తిరుమల పరకామణి వ్యవహారాన్ని చంద్రబాబు ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ చోరీపై సిట్ విచారణకు ఆదేశిస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. పరకామణి దొంగను అరెస్ట్ చేయకుండా గతంలో నోటీసులు ఇచ్చి పంపించేశారని ఆరోపించిన మంత్రి..పరకామణి చోరీ కేసులో వాస్తవాలు బయటకు రావాలని చిట్‌చాట్‌లో చెప్పారు. దేవుడిని కూడా వదలని దొంగలు తప్పించుకోలేరని.. సిట్ విచారణకు ఆదేశించి ఈ వ్యవహారంలో నిజాలు తేలుస్తామని తేల్చిచెప్పారు. జగన్ అండ్ టీం దేవుడి దగ్గర నాటకాలు ఆడారని.. అందుకే దేవుడు ఏం చేయాలో అది చేశాడంటూ లోకేష్ వ్యాఖ్యానించారు.

కోట్లకు పడగలెత్తిన రవికుమార్.. పెద్ద జీయర్ మఠం క్లర్క్‌గా ఉన్న రవికుమార్ అనే వ్యక్తి.. 2023 ఏప్రిల్ 29న తిరుమల పరకామణిలో చోరీ చేస్తుండగా టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ విభాగాలు పట్టుకున్నాయి. రవికుమార్ తన లోదుస్తుల్లో దాచిన 900 అమెరికన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే నిందితుడు రవికుమార్‌పై చర్యలు తీసుకోకుండా..లోక్ అదాలత్‌లో రాజీ చేశారు అప్పటి అధికారులు.

# సహకార సంఘ చైర్మన్ లు మరియు డైరెక్టర్ ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం




**నమస్తే హైదరాబాద్ :** పెద్దారవీడు మండలం లో సోమవారం పెద్దారవీడు, చట్లమిట్ల సహకార సంఘ చైర్మన్ లు మరియు డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారం చేసి భాద్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై.పాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. మండల పరిషత్ ప్రాంగణంలో పి.ఏ. సి.ఎస్ పెద్దారవీడు చైర్మన్ చింతగుంట రాజేశ్వర రెడ్డి, మరియు పి.ఏ.సి.ఎస్ చట్లమిట్ల చైర్మన్ వెన్నా బోడిరెడ్డి లను వై. పాలెం టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు దుష్యాలువతో సత్కరించారు. అనంతరం పెద్దారవీడు సహకార సంఘ డైరెక్టర్లు వెన్నా సుబ్బారెడ్డి, అనుముల ప్రసాదు మరియు చట్లమిట్ల గోదాపు సత్యనారాయణ రెడ్డి, ఉప్పలపాటి చిన్న శేషు లను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పి. ఏ.సి.ఎస్ చైర్మన్ లు మరియు సహకార సంఘ డైరెక్టర్ లు సీఎం చంద్రబాబు నాయుడు కి, వై.పాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ సాధించడం కంటే నిలబెట్టుకోవడం గొప్పని వ్యాఖ్యణించారు. ప్రజలే ఆత్మ బంధువులుగా, కార్యకర్తలే కుటుంబ సభ్యులుగా తమరు మెలుగుతారని అదేవిధంగా టిడిపి నాయకులంతా ఉంటేనే సమిష్ఠ బలం చేకూరుతుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి మీ యొక్క సహాయ సహకారాలు అందించాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండి వారికీ కావలసిన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేటట్లు చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పెద్దారవీడు మండల కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు....

# మహిళలకు మోదీ అదిరిపోయే గిఫ్ట్.. 25 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు.

దేవి నవరాత్రి పండుగ సందర్భంగా కేంద్రం మహిళలకు ఒక ముఖ్యమైన బహుమతిని ప్రకటించింది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద 25 లక్షల అదనపు ఉచిత %ూ్రా+% కనెక్షన్లను ఆమోదించింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉజ్వల యోజన లబ్ధిదారుల సంఖ్య 105.8 మిలియన్లకు చేరుకుంటుందని పెట్రోలియం %-% సహజ వాయువు మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ పథకం కింద 2.5 మిలియన్ల డిపాజిట్ రహిత కనెక్షన్ల కోసం ప్రభుత్వం మొత్తం రూ.676 కోట్ల ఖర్చును ఆమోదించింది. ఇందులో కనెక్షన్‌కు రూ.2,050 చొప్పున రూ.512.5 కోట్లు అలాగే సబ్సిడీ కోసం రూ.160 కోట్లు కేటాయించారు. ఒక 14.2 కిలోల గ్యాస్ సిలిండర్‌కు రూ.300 సబ్సిడీ, సంవత్సరానికి గరిష్టంగా తొమ్మిది సిలిండర్ల వరకు వర్తిస్తుందిలబ్ధిదారులకు లభించే ప్రయోజనాలు:ఈ పథకం కింద ప్రభుత్వం, చమురు మార్కెటింగ్ కంపెనీలు గ్యాస్ సిలిండర్, ప్రెజర్ రెగ్యులేటర్, సేఫ్టీ గొట్టం, కన్స్యూమర్ కార్డ్, ఇన్‌స్టాలేషన్ ఛార్జీల ఖర్చును భరిస్తాయి. మొదటి రీఫిల్ %-% స్టవ్ కూడా ఉచితంగా అందిస్తారు.దరఖాస్తు విధానం:

అర్హత ఉన్న మహిళలు ఒక సరళమైన %ఖ్జ% ఫామ్.. డిప్రివేషన్ డిక్లరేషన్ ను ఆన్‌లైన్‌లో లేదా సమీపంలోని ఏదైనా ప్రభుత్వరంగ %ూ్రా+% ఏజెన్సీలో అందజేయాలి. అప్లికేషన్ ధృవీకరణ తర్వాత కనెక్షన్లు జారీ చేస్తారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులు సవరించిన %వఖ్జ% ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది.

పథకం చరిత్ర:ఈ పథకం మే 2016లో ప్రారంభమైంది. మొదటి దశలో 80 మిలియన్ల కనెక్షన్ల లక్ష్యం సెప్టెంబర్ 2019లో పూర్తయ్యింది. ఆ తర్వాత ఉజ్వల 2.0 ఆగస్టు 2021లో ప్రారంభమై జనవరి 2022 నాటికి అదనంగా 10 మిలియన్ కనెక్షన్లు జారీ చేశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నవరాత్రి సందర్భంగా 2.5 మిలియన్ల అదనపు కనెక్షన్లను విడుదల చేయడం మహిళల గౌరవానికి ప్రాధాన్యత ఇస్తుందని.. ఇది దుర్గాదేవి వంటి మహిళలను గౌరవించాలనే ప్రధాని మోదీ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఉజ్వల పథకం మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, కుటుంబాల భవిష్యత్తును మెరుగుపరచడంలో చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని ఆయన అన్నారు.



# సినిమా



## మనశ్శాంతి లేదంటూ తన వద్దకు వచ్చిన కోటీశ్వరుడికి శోభన్ బాబు ఇచ్చిన సలహా ఇదే

నాగార్జునకు ముందు టాలీవుడ్‌ను ఏలిన అందగాడు ఎవరంటే.. తడముకోకుండా చెప్పే పేరు సోగ్గాడు శోభన్ బాబు. 37 ఏళ్ల సినీ కెరీర్‌లో తొలుత చిన్న, చిన్న పాత్రలు వేస్తూ.. ఆ తర్వాత టాప్ హీరోగా ఎదిగారు. దాదాపు 230 సినిమాల్లో నటించారు. శోభన్ బాబు అంటే ఓ అందగాడిగానే గుర్తుండిపోవాలి కానీ ముసలోడిగా కాదని.. కాస్త వయసు పైబడగానే సినిమాల నుంచి తప్పుకున్నారు. అయితే శోభన్ బాబు అంటే చాలామందిని మంచి ఇన్వెస్టర్‌గా చెబుతుంటారు. ఎవరికీ అవగాహన లేని సమయంలోనే.. ఆయన ల్యాండ్‌పై ఇన్వెస్ట్‌మెంట్ చేయమని ఎందరో తోటి ఆర్టిస్టులకు సూచించారట. అలా ఆయన మాట విన్నవాళ్లు ఇవాళ కోట్లకు పడగలెత్తారు. అలాంటివారిలో మురళిమోహన్ ఒకరు. ఇకపోతే ఆయన వీడియో ఒకటి ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. మనశ్శాంతి ఉండాలంటే ప్రధాన మార్గం ఏంటో ఆయన వివరించారు.

కోట్ల సంపాదించిన మనశ్శాంతి లేదని ఓ వ్యక్తి తన వద్దకు వచ్చినట్లు శోభన్ బాబు చెప్పారు. నేను అనే భావన తొలగించడం ద్వారానే అది సాధ్యమవుతుంది అని అతనికి చెప్పారట శోభన్ బాబు. "నేను ఈ ఇండస్ట్రీ పెట్టాను, నేను ఆ ప్యాలెస్ కట్టాను" అనే ఆలోచనలను వదిలించుకోవాలని సూచించారు. నేను అనే పదానికి ప్రాధాన్యతను తగ్గించుకోవడం ద్వారా మనోశాంతిని సాధించవచ్చని, దీనికి క్రమశిక్షణ అవసరమని వివరించారు. కష్టమైనా, నేను అనే భావనను వదలడానికి ప్రయత్నించాలని ఆయన సలహా ఇచ్చారు.





## జీడిపప్పు ఎగబడి తింటున్నారా..? అయితే, ఇది మీ కోసమే..!

డ్రై ఫ్రూట్స్ తినడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అందుకే ఇటీవలి కాలంలో ప్రజలు ఎక్కువగా బాదం, వాల్‌నట్, ఎండుద్రాక్ష వంటి డ్రై ఫ్రూట్స్ తినడం ఎక్కువగా అలవాటు చేసుకుంటున్నారు. జీడిపప్పు పోషకాల భాండాగారం అని అందరికీ తెలిసిందే. దీనిలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మెగ్నీషియం, జింక్, రాగి, థయామిన్, విటమిన్ బి6, విటమిన్ కె, పొటాషియం, ఇనుముతో సమృద్ధిగా ఉన్న జీడిపప్పు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చాలా అవసరం. వాటిలో మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు కూడా ఉన్నాయి. ఇవి ఆరోగ్యకరమైన హృదయాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. కానీ, జీడిపప్పు అతిగా తిన్నా, లేదంటే, కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవారికి అస్సలు మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పూర్తి డిటెల్స్ ఇక్కడ చూద్దాం..

జీడిపప్పు చాలా మంది ఇష్టపడతారు. ఇందులో మంచి మోనో- పాలిఅన్‌సాచ్ కొవ్వులు, ప్రోటీన్, విటమిన్లూ ఖనిజాలూ ఉంటాయి. ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ %దీ%6 వంటి పోషకాలు శరీరానికి ఉపయోగపడతాయి. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి రోగనిరోధకశక్తిని బలోపేతం చేస్తాయి. కానీ జీడిపప్పులో కేలరీలు, కొవ్వు ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా రోజుకు 5%-%10 పీసులు సరిపోతాయి. వ్యాయామం ఎక్కువ చేసే వారు లేదా అథ్లెట్లు కోసం 15%-%30 పీసులు వరకూ అనుకూలం. రోజుకు 30%-%40 పీసులు లేదా అంతకంటే ఎక్కువ తినడం ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఎక్కువ తీసుకుంటే బరువు పెరగడం, జీర్ణ సంబంధ సమస్యలు, ఉబ్బరం రావచ్చు. కొందరికి అలర్జీ ఉంటే జీడిపప్పు తీసుకునే ముందు జాగ్రత్త వహించాలి.

ఖాళీ కడుపుతో జీడిపప్పు తినడం వల్ల కడుపులో మంట లేదా అజీర్తి వచ్చే అవకాశం ఉంది. దీన్ని అధికంగా తీసుకోవడం వల్ల కొవ్వు పెరగడానికి దారితీస్తుంది. అయితే, అలర్జీ సమస్యలు ఉన్నవారు జీడిపప్పును తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు.. బరువు పెరగడానికి ప్రయత్నిస్తున్నవారు జీడిపప్పును అధికంగా తీసుకోకూడదు. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు జీడిపప్పును తీసుకోవాలంటే, ముందుగా వైద్యుని సంప్రదించాలని సూచిస్తున్నారు.



## మందారం టీ తాగితే మస్త్ మస్త్ లాభాలు..!

ఈ రోజుల్లో గ్రీన్ టీ ట్రెండ్ అవుతోంది. అయినప్పటికీ కొంతమంది ఇప్పటికీ మిల్క్ టీపై ఆధారపడతారు. మంచి ఆరోగ్యం కోసం వైద్యులు గ్రీన్ టీ తాగమని సిఫార్సు చేస్తున్నారు. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు వంటి పరిస్థితులకు గ్రీన్ టీ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. అలాగే, లెమన్ టీ, బ్లాక్ టీ, కాఫీ డికాక్షన్ సహా అనేక ఇతర టీలు కూడా ట్రెండ్ అవుతున్నాయి. వీటిలో ఒకటి మందార టీ. ఈ టీ గ్రీన్ టీ వలె ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ టీని తాగడం వల్ల చక్కెర తక్షణమే నియంత్రణలో ఉంటుంది. మందార టీ తాగడం వల్ల ఊబకాయం, మధుమేహం వంటి ఇతర వ్యాధులకు గణనీయమైన ప్రయోజనాలు లభిస్తాయని అనేక అధ్యయనాలు పేర్కొన్నాయి. మందారం టీ లాభాలేంటో ఇక్కడ చూద్దాం..

మందారం టీ తాగడం ద్వారా ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌తో పాటు ట్రైగ్లిజరాయిడ్ లెవెల్స్ తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఫ్యాట్ సమస్యతో బాధపడేవారు ఈ మందారం టీ తాగడం మంచిది. ఈ టీ రెగ్యులర్‌గా తాగడం ద్వారా రక్తపోటు అదుపులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే హైబీపీ సమస్యతో బాధపడేవారు ఈ హైబిస్కస్ టీ తాగడం మంచిది. హైబిస్కస్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఇంఫ్లమేషన్ తగ్గిస్తాయి. కీళ్లు, కండరాల్లో మంట, వాపు సమస్య రాకుండా కాపాడుతాయి. దీంతో ఆర్థరైటిస్ ముప్పు లేకుండా చూసుకోవచ్చు. హైబిస్కస్ టీలో ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉంటాయి. అలాగే కెఫిన్ ఉండదు. కాబట్టి బాడీ డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది.

ధమనుల్లో పేరుకుపోయిన చెడు కొవ్వు కరిగించి రక్త ప్రసరణ మెరుగుపర్చడంలో ఈ హైబిస్కస్ టీ సహాయపడుతుంది. తద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.?హైబిస్కస్ టీలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులోని పోషకాలు మెటబాలిజం రేటు మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. తద్వారా బరువు అదుపులో ఉంచుకోవచ్చు. హైబిస్కస్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచడంలో సహాయపడతాయి. అతద్వారా షుగర్ అదుపులో ఉంటుంది. చర్మం హైడ్రేట్ అవుతుంది. కాలేయంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో మందారం టీ సహాయపడుతుంది. ఈ టీ కాలేయాన్ని పూర్తిగా శుభ్రం చేస్తుంది. తద్వారా కాలేయం సంబంధ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

## ది కదా ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే న్యూస్.

2025 ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య తీవ్ర వివాదం నెలకొంది. గ్రూప్ దశ మ్యాచ్ తర్వాత జరిగిన కరచాలన వివాదం అందరి దృష్టిని ఆకర్షించింది. సూపర్ 4 దశలో రెండు జట్ల ఆటగాళ్ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. టీమిండియాను ఎదుర్కోలేక పాకిస్తాన్ రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయింది. కానీ ఇప్పుడు, పాకిస్తాన్ జట్టు పరిస్థితి భిన్నంగా ఉంది. దీంతో భారత జట్టు విజయం కోసం ప్రార్థించాల్సి వచ్చింది.నిజానికి, పాకిస్తాన్ ఇప్పుడు ఫైనల్ రేసులో వెనుకబడి ఉంది. ఆ జట్టు ఫైనల్‌కు చేరుకోవాలనుకుంటే, టీమిండియా విజయం కోసం ప్రార్థించాలి. ప్రస్తుతం, భారత జట్టు బంగ్లాదేశ్ సూపర్ ఫోర్ పాయింట్ల పట్టికలో 2 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాయి. అదే సమయంలో, పాకిస్తాన్, శ్రీలంక అజేయంగా ఉన్నాయి. అందువల్ల, ఫైనల్‌కు చేరుకోవడానికి పాకిస్తాన్ జట్టుకు మిగిలిన రెండు మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. అయితే, ఫైనల్‌లో స్థానం సంపాదించడానికి ఇది సరిపోదు.పాకిస్తాన్ తన రెండవ సూపర్ ఫోర్ మ్యాచ్‌ను శ్రీలంకతో ఆడుతుంది. ఈ మ్యాచ్ గెలిస్తే, రెండు పాయింట్లు వస్తాయి. ఆ తరువాత బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ గెలిస్తే పాకిస్తాన్‌కు నాలుగు పాయింట్లు లభిస్తాయి. అయితే, ఈ సమీకరణం ప్రకారం బంగ్లాదేశ్ కూడా నాలుగు పాయింట్లు కలిగి ఉండవచ్చు.ఎందుకంటే, అది భారత జట్టుతో కూడా ఒక మ్యాచ్ ఆడుతుంది. అయితే, ఈ మ్యాచ్‌లో టీం ఇండియా గెలిస్తే, పాకిస్తాన్‌కు మార్గం స్పష్టంగా ఉంటుంది. అందువల్ల, పాకిస్తాన్ విధి తన చేతుల్లోనే ఉండేలా, టీం ఇండియా బంగ్లాదేశ్‌ను ఎలాగైనా ఓడించాలని పాకిస్తాన్ కోరుకుంటుంది.సెప్టెంబర్ 24న బంగ్లాదేశ్‌తో టీమిండియా తన తదుపరి సూపర్ ఫోర్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఫైనల్‌కు చేరుకునే అవకాశం దాదాపుగా ఖర్చువుతుంది. కాబట్టి, చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడాల్సిన పరిస్థితి రాకుండా ఉండాలంటే టీమ్ ఇండియా ఈ మ్యాచ్‌ను ఎలాగైనా గెలవాలని కోరుకుంటుంది.




## పాకిస్తాన్‌పై ఊచకోత.. కట్‌చేస్తే..

యువ సంచలనం అభిషేక్ శర్మ, పాకిస్తాన్‌పై అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. కేవలం 39 బంతుల్లో 189.74 స్ట్రైక్ రేట్‌తో 74 పరుగులు చేసి భారతదేశానికి విజయాన్ని అందించాడు. ఈ వీర విహారం తర్వాత, అతను '%ూ%' ఆకారంలో చేతి వేళ్లను చూపిస్తూ చేసిన సెలబ్రేషన్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

అభిషేక్ కేవలం 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు, పాకిస్తాన్‌పై ఒక భారతీయుడు చేసిన వేగవంతమైన హాఫ్ సెంచరీ ఇదే కావడం గమనార్హం. అతని పరిపూర్ణమైన క్లాస్‌ను చూడటానికి అతని కుటుంబం స్టాండ్స్‌లో ఉంది. ఈ క్రమంలో అభిషేక్ స్టాండ్ వైపు ముద్దులు పెడుతూ, ఆపై '%ూ%' అనే సంజ్ఞ చేశాడు. దీంతో అసలు ఈ సంజ్ఞ ఏంటంటూ ఊహాగానాలు మొదలయ్యాయి.

"ఇది చాలా ప్రత్యేకమైనది. కుటుంబ సభ్యులు స్టేడియానికి వచ్చినప్పుడల్లా, మేం ఆటను ఏకపక్షంగా గెలిచాం. ఈరోజు కూడా మేం పోటీని ఏకపక్షంగా గెలిచాం. కుటుంబ సభ్యులు వచ్చినప్పుడు అది ఒక ప్రత్యేక అనుభూతి అవుతుంది" అని అభిషేక్ తన కుటుంబ ఉనికి గురించి చెప్పుకొచ్చాడు.భారత జట్టుకు మద్దతు ఇచ్చే వారికి ఇది ఒక వేడుక. ఇది భారతదేశం కోసం, ఇందులో ప్రేమ ఉంది" అని అతను ఆ సంజ్ఞ వెనుక ఉన్న అర్థాన్ని వివరిస్తూ ముగించాడు.

అభిషేక్ శర్మ బ్యాటింగ్, ఒక ఆకట్టుకునే ప్రదర్శన. పాకిస్తాన్ బౌలర్లను తికమక పెడుతూ, అతను ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్‌ను కొనసాగించారు. అతని ఇన్నింగ్స్లో ఐదు సిక్సర్లు, పది ఫోర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్, భారత్‌కు ఒక ఘన విజయాన్ని అందించింది.

అభిషేక్ శర్మ బ్యాటింగ్, ఒక యువ ప్రతిభావంతుడు తన శక్తిని ఎలా ప్రదర్శించగలడో చూపించింది. అతని '%ూ%' సెలబ్రేషన్, స్నేహం, కృషి, ఆత్మవిశ్వాసం, కష్టపడితే విజయం తప్పక వస్తుందని సూచిస్తుంది. అతని క్రీడా స్ఫూర్తి, అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..